

## మోదీ, కేసీఆర్.. నైజాంను మించిన

# నియంతలు

## టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు

- దేశాన్ని రక్షించాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి
- నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణుల భారీ ర్యాలీ



శామ్, ఆగష్టు15(కెరటం ప్రతినిధి)

దేశాన్ని సన్మార్గం వైపు నడిపించి భారతీయుల సామరస్యాన్ని కాపాడి ఆర్థికంగా ఎదిగేందుకు ప్రగతి పురోగతి నిలవాలంటే కాంగ్రెస్ పార్టీ దేశంలో మళ్ళీ అధికారంలోకి రావాలని నియంతృత్వ నియంతలుగా ప్రధాని మోడీ, సీఎం కేసీఆర్ దుష్ట పాలన అంతమొందాలని టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు అన్నారు.కొత్తగూడెం నియోజకవర్గం కేంద్రంలో పొంగులేటి అభిమానులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నాగా సీతారాములు, ఊకంటి గోపాల్‌రావు బైక్‌లపై నియోజక వర్గం అంతా పర్యటించి జాతీయ పతాకాన్ని ఎగుం'వేశారు. ముందుగా తెలంగాణ ప్రచార కమిటీ కో -చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్‌రావుతో కలిసి జెండా ఎగురవేశారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు నివాళులు అర్పించిన అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ దేశ ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలు అందించాలని లక్షలాది కాంగ్రెస్ శ్రేణులు ప్రాణత్యాగాలు చేశారని గుర్తుచేశారు.

ఈరోజు ప్రధానంగా ముగ్గురిని మనం స్మరించుకోవాలన్నారు. "అహింస మార్గంతో పోరాటం చేయవచ్చని నిరూపించిన మహనీయుడు మహాత్మా గాంధీ .. దేశంలో ఓటును ఆయుధంగా మార్చి అందరికీ సమాన హక్కులు కల్పించారు అంబేద్కర్.. కరువు కాటకాలతో తల్లడిల్లుతున్న దేశాన్ని సంక్షేమ ఫలాలు అందించిన మహా నేత నెహ్రూ ఆని ఈ ముగ్గురిని మనం స్మరించుకుని నివాళులు అర్పించాల్సిన బాధ్యత మనపై ఉందని చెప్పుకొచ్చారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర వనిత ఇందిరా గాంధీ అని కొనియాడారు. దేశంలో ఐటీ రంగంలో గొప్ప స్ఫూర్తినిచ్చిన గొప్ప ప్రధాని రాజీవ్ గాంధీ అని తెలిపారు. అలాగే దేశాన్ని ఆర్థికంగా పురోగతివైపు నడిపించింది పీవీ, మన్మోహన్ అని పేర్కొన్నారు. దేశంలో విభజించు పాలించు విధానాన్ని బీజేపీ అవలంబిస్తోందని విమర్శించారు. విద్వేషాన్ని వీడాలని భారత్ జోడోతో రాహుల్ గాంధీ స్ఫూర్తి నింపారన్నారు. నెహ్రూ నుంచి మన్మోహన్ వరకు చేసిన 60 ఏళ్లలో చేసిన అప్పుకంటే ఎనిమిదేళ్లలో మోదీ రెండింతలు ఎక్కువ అప్పు చేశారని దుయ్యబట్టారు. దేశంలో నిరుద్యోగం తాండవిస్తోందన్నారు. బీజేపీ వచ్చిన తర్వాత గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు ఆకాశంలో దూసుకుపోతున్నాయని వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గంలోని, దేశం లోని భారతీయులందరికీ సీతారాములు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, కనకరాజు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ మడిపల్లి శ్రీనివాసులు, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కరీం పాషా, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కరీం పాషా, మైనార్టీ జిల్లా నాయకులు ఎండి.ఖలీల్ అహ్మద్, ఓబీసీ కొత్తగూడెం మండల అధ్యక్షులు అమడగాని జయప్రకాష్, సుజాతనగర్ మండల ఓబిసి అధ్యక్షులు కసనబోయిన లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు రామ లక్ష్మణ్, కోటిరెడ్డి,సమ్మయ్య, చిమట నాగేశ్వరావు, పూనెం శ్రీను, వెంకటేశ్వర్లు, గాలి వెంకన్న, గోరె,పాషా యువజన కాంగ్రెస్ నాయకులు బొల్లం ఉదయ్, ప్రసాద్, రాజు, సతీష్, శేఖర్, నవీన్, హరీష్, సాయి, నరేష్, ంఅజయ్ జిల్లా నాయకులు, మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# పేదల దరిచేరని స్వాతంత్ర్య ఫలాలు

- స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం పాటుపడాలి
- సంపూర్ణ స్వాతంత్రాన్ని ప్రకటించాలని పోరాడింది కమ్యూనిస్టులేకూనంనేని సాంబశివరావు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే
- సీపీఐ, ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**శామ్, ఆగష్టు15(కెరటం ప్రతినిధి)**

స్వాతంత్రం వచ్చి 76 వసంతాలు పూర్తవుతున్న ఇంతవరకు స్వాతంత్ర ఫలాలు పేదలందరికీ చేరలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, పైంటర్స్ యూనియన్, కార్పెంటర్స్ యూనియన్, ఫుట్ పాత్ యూనియన్ మరియు వివిధ కూడళ్ళలో ఏర్పాటు చేసిన త్రివర్ణ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కూనంనేని మాట్లాడుతూ స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలినీ ఆయన కోరారు. దేశ స్వాతంత్ర పోరాటాన్ని వ్యతిరేకించి బ్రిటిష్ పాలకులకు తొత్తులుగా వ్యవహరించి త్రివర్ణ పతాకాన్ని క్విట్ ఇండియా ఉద్యమాన్ని వ్యతిరేకించిన వారు ఈరోజు దేశభక్తిని ప్రజలకు నేర్పించటం హాస్యాస్పదమని అన్నారు. సంపూర్ణ స్వాతంత్రాన్ని ప్రకటించాలని పోరాడింది కమ్యూనిస్టులేనీ, మీరట్ కుట్ర కేసు, పెషావర్ కుట్ర కేసు, కాన్పూర్ కుట్ర కేసులు బ్రిటిష్ ప్రభుత్వం కమ్యూనిస్టులపై బనాయించారన్నారు. కమ్యూనిస్టుల పోరాట చరిత్ర సువర్ణ అక్షరాలతో లిఖించబడిందని కుహనా దేశభక్తులు కమ్యూనిస్టులకు సర్టిఫికెట్లు ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు. విద్రోహపూరిత పాత్ర పోషించిన శక్తులే నేడు కేంద్రంలో అధికారంలో ఉండటం దేశం ముందున్న అత్యంత విషాద ఘట్టం అని పేర్కొన్నారు. 1942లో క్విట్ ఇండియా తీర్మానం చేసినప్పుడు దానిని బహిరంగంగా వ్యతిరేకించిన ఆర్ ఎస్ ఎస్ ఇప్పుడు ఇంటి మీద త్రివర్ణ పతాకం ఎగరాలని హడావుడి చేస్తుందన్నారు. బిజెపి మొదటి నుండి జాతీయ జెండాను గుర్తించడానికి నిరాకరించిందన్నారు. భారత రాజ్యాంగాన్ని కూడా ఆర్ఎస్ఎస్ విదేశీ రాజ్యాంగంగా పరిగణిస్తుందన్నారు. మనుధర్మశాస్త్రమే మన దేశానికి రాజ్యాంగంగా ఉండాలన్నది ఆర్ఎస్ఎస్ వైఖరి అన్నారు. మోడీ ప్రభుత్వ పాలనలో దేశ ప్రజా సంపదనంతా అదానీ, అంబానీలకి దోచిపెడుతూ దేశభక్తి నీతులు వల్లిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని అప్పనంగా కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తూ వారి ఆదాయాల పెరుగుదలకు మాత్రమే బిజెపి పని చేస్తుందన్నారు. వల్లించేది దేశభక్తి నీతులు చేసేది కార్పొరేట్ కంపెనీల సేవ అనే పద్ధతిలో బిజెపి పాలన ఉందన్నారు. దీనికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, శ్రీనివాస్ రెడ్డి, సలిగంటి శ్రీనివాస్ పట్టణ కార్యదర్శి అడుసు మల్లి సాయిబాబు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్ర రావు జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు ఉప్పుశెట్టి రాహుల్ దుర్గిరాల సుధాకర్, జిల్లా నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాస్ నరహరి నాగేశ్వరరావు, రాము, మహేష్, కోరికృష్ణ, కసర్ల రామారావు, ఎండి పాషా, జకరయ్య, రామకృష్ణ, అన్నారపు అశోక్, రమేష్, రవి, జోగేశ్వరరావు చారి, సూరజ్, వైకుంఠనాదం తదితరులు పాల్గొన్నారు.

## తిరంగా పండుగ నాడు..

# పుడమి పులకించేలా..

- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎస్‌బిఐ ఆధ్వర్యంలో హరితహారం
- చేయి చేయి కలుపుదాం హరితహారాన్ని చేపడదాం..
- మొక్కలతోనే మానవాళికి మనుగడ..
- వానరాలు వాపస్ పోవాలి.. వానలు వాపస్ రావాలి...
- విద్యానగర్ కాలనీ ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ బాదావత్ జగన్




**శామ్, ఆగష్టు15(కెరటం ప్రతినిధి)**

తిరంగా పండుగ నాడు.. పుడమి పులకించేలా.. మొక్కలు నాటారు కొత్తగూడెం పట్టణంలోని విద్యానగర్ ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్. స్వాతంత్ర్య దినోత్సవం నాడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హరితహారం చేపట్టారు. నిత్యం బ్యాంకులో ప్రజలకు సేవలు అందించే బ్యాంకు మేనేజర్ స్వాతంత్ర్య దినోత్సవం నాడు పుడమి తల్లికి తన వంతుగా మొక్కలు నాటి సమాజంలో తనకు ఉన్న బాద్యతను నిర్వర్తించి అందరిచేతా ప్రశంసలు అందుకున్నారు మన బాదావత్ జగన్. కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్, ఎస్‌బిఐఓఏహెచ్‌సి భద్రాద్రి కొత్తగూడెం రీజనల్ సెక్రెటరీ బాదావత్ జగన్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భముగా హరితహారం కార్యక్రమం చుంచుపల్లి మండల పరిధిలోని రామాంజనేయ కాలనీలో మంగళవారం చేపట్టారు. ఇట్టి కార్యక్రమములో మేనేజర్ జగన్ ముందుగా మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భూభాగంగా 1,12,077 కిలోమీటర్లు ఉండగా, అడవులు 24 శాతం ఉన్నాయని, హరితహారం ద్వారా అటవీ ప్రాంతాన్ని 33 శాతానికి పెరిగేలా చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అలా చేయడం వల్ల వానలు వాపస్ వచ్చేలా చూడటం అడవిలో, రోడ్లకు ఇరువైపుల పండ్ల చెట్లను నాటడం ద్వారా నివాసాలపై పంట పొలాలపై దాడి చేస్తున్న కోతులకు ప్రత్యామ్నాయం చూపడం, వాతావరణంలో ప్రాణ వాయువుని పెంచటం, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడబడు తుందని తెలిపారు. పట్టణాల్లో, గ్రామాల్లో కూడా పెద్ద ఎత్తున సామాజిక మొక్కలు పెంచాలని, పెద్ద ఎత్తున సాగే వృక్షాలను నరికివేత నివారించాలని, అటవీ భూములు దురాక్రమణను అడ్డుకోవడం, సామాజిక అడవుల పెంపకానికి చేయి చేయి కలుపుదామని పిలుపునిచ్చారు. ప్రజలతో విస్తృతంగా మొక్కలు నాటించాలని జగన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రాకేష్, అసోసియేట్ సాయి కృష్ణ, తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ అశోక్ చౌహాన్, దస్తగిరి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.








## సెయింట్ జోసెఫ్స్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు..

**శామ్, ఆగష్టు15(కెరటం ప్రతినిధి)**

చుంచుపల్లి మండలంలోని ధన్బాద్ పంచాయతిలో ఉన్న సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్లో 77వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థి గౌతం పారేకర్‌చే జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం స్కూల్ విద్యార్థులచే దేశభక్తితో కూడిన సాంస్కృతిక ఘనంగా నిర్వహించారు. అనంతరం డైమండ్ జూబ్లీ కార్యక్రమం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిన పూర విద్యార్థులకు ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపాల్ సన్మానం చేశారు. ఎన్‌సిసి క్యాంపులో షూటింగ్, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమంలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ చేతులమీదుగా మెడల్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ జార్జిరెడ్డి, బ్రదర్ అభిలాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## ఎందరో త్యాగాధనుల పోరాట ఫలితమే మనకు స్వాతంత్ర్య దినోత్సవం

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**శామ్, ఆగష్టు15(కెరటం ప్రతినిధి)**

ఎందరో త్యాగాధనుల పోరాట ఫలితంగానే మనం స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పలు ప్రాంతాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు.ముందుగా పార్టీ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించి కామేష్ మాట్లాడుతూ ఎందరో పోరాటం ఫలితంగా మనం స్వేచ్ఛయుత జీవితాన్ని కొనసాగిస్తున్నామని, ప్రజాస్వామ్యానికి భారత్ తల్లిలాంటిదని,ఇక్కడ అన్ని కులాలు,మతాల వారు కలిసి మెలిసి జీవించే గొప్ప లౌకిక దేశం అని రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజలు జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,సాయి,పట్టణ అధ్యక్షుడు వంగా రవిశంకర్,తాటిపాముల హరికృష్ణ,సందేల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

**పాల్వంచలోని పలు ప్రాంతాల్లోని వేడుకల్లో పాల్గొన్న కామేష్...**

77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గాంధీ నగర్, ప్రభుత్వ ఆసుపత్రి ఏరియా, వనమా కాలనీ, జయమ్మ కాలనీ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలితంగా ప్రతీ ఒక్కరికీ సమాన అవకాశాలు,స్వేచ్ఛ సమానత్వం ఈ గడ్డపై ఉంటుందని,అదే భారత రాజ్యాంగ గొప్పతనమన్నారు. రాబోయే బహుజన రాజ్యంలో విద్య,వైద్యంతో పాటు నివసించడానికి ఇల్లులు ఉచితంగా నిర్మించి ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకబత్తిని వీరయ్య, జిల్లా మహిళా కన్వీనర్ బండి రమణి, పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, అసెంబ్లీ మహిళా కన్వీనర్ కేతిని కుమారి, వసుంధర, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# తిరంగా జెండా మురిసేలా వేడుకలు..

- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 77వ స్వాతంత్ర్య వేడుకలు
- ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర్య దినోత్సవం
- భారతదేశాన్ని రక్షించుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి
- అణగారిన వర్గాలకి పేదలకు సమన్యాయం కాంగ్రెస్‌తోనే..
- మాజీ ఎమ్మెల్సీ టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు
- కొత్తగూడెం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ

శామ్, ఆగష్టు15(కెరటం ప్రతినిధి)

తిరంగా జెండా మురిసేలా.. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 77వ స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ఈ





వేడుకలకు మాజీ ఎమ్మెల్సీ టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొత్తగూడెం నియోజకవర్గం లోని వివిధ మండలాలు, వివిధ గ్రామాలు, వివిధ వార్డులలో జాతీయ జెండాను మాజీ ఎమ్మెల్సీ టీబీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు ఎగురవేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని బస్టాండ్ సెంటర్లో డిసిసి కార్యాలయంలో 77వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ టీబీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోట్ల మాట్లాడుతూ ముందుగా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల అందరికీ 77వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతోమంది మేధావులు, మహానుభావులు తమ ప్రాణాలను లెక్కచేయగా చేసిన పోరాట ఫలితమే నేడు మనమందరం అనుభవిస్తున్నామన్నారు. ప్రస్తుతం దేశ పరిస్థితులు అల్లరి మూకల చేతుల్లో అల్లాడిపోతున్న భారతదేశాన్ని రక్షించుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అణగారిన వర్గాలకి పేద వర్గాలందరికి సమన్యాయం చేకూరుస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు టిపిసిసి సభ్యులు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరీ, మినపగా ఎల్డిఎం కోఆర్డినేటర్ మోతుకూరి ధర్మారావు, మహమ్మద్ గౌస్, గరి పేట ఎంపీటీసీ కసనబోయిన భద్రం, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లాడి నరసింహారావు, పెగడ బిక్షపతి, గుమ్మడి శీను, బట్టు మురళి నాయక్, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, ప్రకాష్ రావు, సంగు యాలాద్రి, శ్రీను, వినయ్, బీరెల్లి భద్రం,ఏలూరి రాందాస్, రామగిరి లక్ష్మణాచారి, %చీూఖ×% జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు హెచ్ మధు, భూక్యా గిరిప్రసాద్, అట్టు అరుణ్, ఉస్మాన్ ఆలీ,సాయి,శివ, కొటేష్ నాయక్, మనోజ్, షేక్ అజ్జు, నవీన్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు విగ్నేష్,ఉదయ్,శివ, సాయి,వినీత్,తదితరులు పాల్గొన్నారు.



# ప్రెస్‌క్లబ్‌లో ఎగిరిన మువ్వన్నెల జెండా

- దేశ ఔన్నత్యాన్ని కాపాడాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉంది
- జర్నలిస్టులు ఐక్యమత్యంతో హక్కుల సాధనకు కృషి చేయాలి
- సమాజ శ్రేయస్సుకోసం నిరంతరం పాటుపడాలి
- జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి శీలం శ్రీనివాసరావు
- ప్రెస్ క్లబ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన డీపీఆర్‌వో



శామ్, ఆగష్టు15(కెరటం ప్రతినిధి)

దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో ఎంతోమంది త్యాగధనులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి ఈ దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సాధించి పెట్టారని, అటువంటి మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి శీలం శ్రీనివాసరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెస్త్రం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ప్రెస్ క్లబ్లో మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి శీలం శ్రీనివాసరావు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి శీలం శ్రీనివాసరావు మాట్లాడుతూ... దేశ ఔన్నత్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి జర్నలిస్టుపై ఉందన్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయాలకు అనుగుణంగా సమసమాజ స్థాపనకు జర్నలిస్టులు పాటుపడాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న జర్నలిస్టులు సమాజ శ్రేయస్సుకోసం నిరంతరం కృషి చేయాలన్నారు. గోదావరి వరదల సమయంలో మీడియా కృషి అభినందనీయమన్నారు. అటు ప్రభుత్వ అధికారులకు, ఇటు ప్రజలకు వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతులను చేస్తున్న జర్నలిస్టులకు 77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య భారతావనిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం బడుగు బలహీన వర్గాల ప్రజలు స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కల్పించి.. అందరికీ సమానహక్కులను అందించారని, వాటిని సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని తెలిపారు. జర్నలిస్టులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి వారి హక్కుల సాధనకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి షఫీ మహమ్మద్, టిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్‌కుమార్, వట్టికొండ రవి, యర్రా ఈశ్వర్, డి.రామారావు, మోటమర్రి రామకృష్ణ, సీమకుర్తి రామకృష్ణ, డి.వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, కెరటం శ్యామ్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



